# విశాలా! నన్ను క్షమించు!!



ఓ చిన్న క్లర్క్ ఉద్యోగం తాలూకు ఇంటర్వ్యూకని పెద్ద క్యూ ఆ ఆఫీసు ముందు ఉంది. చిన్న నుయ్యి కోసం తెచ్చిన పెద్ద చేంతాడులా, సముద్రం లోతు చూడాలని వేసిన గొలుసులా ఎంతకూ తరగటం లేదు. కొందరు ఉరుకులు పరుగులెత్తుకుంటూ వచ్చి ఆ క్యూలో చేరుతుంటే, ముందొచ్చిన కొందరు అది ఏ భావమో అర్థం కాని ముఖంతో బయటకొస్తున్నారు.

'ఇంకో నలుగురు లోపలి కెళ్ళి బయటికొస్తే తను లోపలి కెళ్ళవచ్చు' అనుకున్నాడు ప్రసాద్. ఈ ఉద్యోగం తన కొస్తుందని నమ్మకంగా ఉంది. తను థర్డ్ క్లాసు బి. ఏ. నే కావచ్చు. ఈ ఎస్. ఎస్. ఎల్. సి. ఉద్యోగానికన్నా సెలెక్టు కాదా?

కారు ఆగిన శబ్దం కావటంతో వెను

దిరిగి చూశారు క్యాలో వాళ్ళు. కారు సబ్బా? ఎక్కడ చూసి ఉంటాను? పోతుంటేనో చూసి ఉంటాను' అని ప్రాణ సంకటం' అన్నా రెవరో వెన
లోంచి ఎవరో సూట్ వాలా దిగి బూట్ల మనుషుల్ని పోలిన మనుషు లంటా సరిపెట్టుకున్నాడు. అయినా మనసు నింవి. అంతేననిపించింది.
. కీ. క శబ్దంతో లోపలి కెళ్ళిపోయాడు. రంటారు. ఊరక ఉండటం లేదు. బెల్ మోగటంతో ప్యూన్ లోప
'ఈయన్నెక్కడో చూశానే' — 'ఆఁ — ఏ ఎయిర్-కండిషన్డ్ వెళ్ళి పదినిమిషాలైంది. క్యూ కట్ట కెళ్ళాడు. మరో నిమిషంలో
ప్రసాద్ అనుకున్నాడు. 'ఎక్కడ చూశా హోటల్లోంచి వస్తుంటేనో, కారులో లటం లేదు. 'పిల్లికి చెలగాటం ఎలుకకు సూట్‌వాలా ఆఫీసరు బయటికి వచ్చారు


# రెండు విధాల లాభం

క్రొత్త (తగ్గింపు) ధర

మంచి వీలైన ఆకారం




వెల రూ.1.05
స్థానిక పన్నులు అదనం.

నెట్ బరువు 125 గ్రా.

## క్రొత్త బోనస్ డిటర్జెంట్ బిళ్ళ

ఇప్పుడు బోనస్ మీకెంతో లాభదాయకం. అనగా చాలా తక్కువ ఖర్చుతో ఎంతో కాంతివంతమైన తెలుపైన ఉతుకు లభిస్తుంది.

**సబ్బుతో పోల్చిచూస్తే 1½ రెట్లు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది.**

CMTB-16-203R TL

ఆ సూట్ వాలా ... ఆయన ... వాడు ... కొంపదీసి రాంబాబా? అవును, రాంబాబులాగే ఉన్నాడు. అదుగో, చెంప మీద గాటు మచ్చ. ఎజిటేషన్‌లో [illegible] వేసు కున్నాడు. నిస్సందేహంగా రాంబాబే. రాంబాబు. . . తన క్లాసుమేటు ... డియరెస్టు ఫ్రెండు. . .

''అమ్మో, అరగంటే!'' అన్నారంతా ఒక్కసారి క్యూలో వాళ్ళు.

''అరగం టేమిటండీ?'' అన్నాడు ప్రసాద్,పక్కనున్న అతనితో, ఈ లోకం లోకి వచ్చి.

''మీకు వినపడలేదా? ఆ వెళ్ళిన ఆఫీసరు, ఇప్పు డొచ్చిన సూట్ వాలా ఓ అరగంట విహరించి వస్తారట. అందాకా మన మిక్కడ మాడి చావాలిట. ప్యూన్ చెప్పాడు.'' తన అక్కసు నంతా వెళ్ళగక్కా డా వ్యక్తి.

'లోకంలో తనే కాదు, చాలా మంది ఉన్నారు సగటు మనుషులు' అనుకున్నాడు ప్రసాద్.

''ఈ ఇంటర్వ్యూలంటే నాకు నమ్మకం పోయిందండి. ఒకటా, పదా? ఇరిదాపు నేను పాతిక ఇంటర్వ్యూల కెళ్ళానండి. ప్చ్! ఒక్కటీ లాభంలేదు. కొన్ని ఆడవాళ్ళ కిచ్చేవి, మరికొన్ని అందాని కిచ్చేవి, మిగతావి రికమండేషన్‌కి ఇచ్చేవీను.'' పక్కతను ఏదో చెప్పుకుని పోతున్నాడు.

ఆయన చివరన అన్న దేమిటి? రికమండేషన్ కదూ? రికమండేషన్ ... దానితో ఉద్యోగం వస్తుంది. కాలేజీలో చదువుకునే రోజుల్లో సమాజాన్ని పట్టి పీడించుకు తినే 'రికమండేషన్, నెపోటిజమ్' లాంటి అసమానత్వం సృష్టించే పద్ధతులను అంతమొందించాలని ఏవేవో ఉపన్యాసా లివ్వటం మామూలు. 'రికమండేషన్'— అదంటే ఏమిటో, దాని అవసరం ఎంత ఉంటుందో తెలియని రోజుల్లో దాన్ని అసహ్యించుకున్నా ఇప్పు డది నోరూరించే ఆశా కిరణమై కూర్చుంది.

చిన్ననాడు ఊహించుకున్న ఆశలకు, ఆశయాలకు సమాజమనే కారుమేఘం అడ్డు తెరలా ఏర్పడి, ఎలా కలుషితం చెయ్యగలదో ఎవరికి వారికి అనుభవమైతే గాని పూర్తిగా తెలియదు. సమసమాజ స్థాపన, సోషలిజం — ఇవన్నీ ఉపన్యాస ధోరణిలో శాశ్వత స్థాన మేర్పరుచుకున్న పెద్ద మనుషుల ఊత పదాలు. అంతే!

• • •

''ఏం ప్రసాద్, వెళ్ళిన ఇంటర్వ్యూ ఏమయింది?''

''ఏముంది? అడిగిన వాటి కన్నిటికీ సమాధానాలు చెప్పాను. ఒరిజనల్స్ చూప మన్నారు. చూపాను. 'బి. ఎ. వారు,

## కె. వి. ఎల్. నరసింహ శాస్త్రి

మీ కెందుకండీ ఈ ఉద్యోగం?' అన్న అర్థంలేని ప్రశ్న వేశారు. తెచ్చిపెట్టుకుని నిరాశగా నవ్వాను. అంతే . అదే ఇం ... ట ... ర్ ... వ్యూ ...'' విడివి చెప్పాడు ప్రసాద్.

''మంచినీళ్ళు తెస్తా. మంచం వాల్చుకుని కూర్చో'' అంది విశాల.

''అక్కర్లేదుకాని. . . మాట. . . ఇలా వచ్చి కూర్చో'' అంటూ మంచం వాల్చాడు. తను కూర్చున్నాడు.

కూర్చుని ఏమిటన్నట్లు చూసింది విశాల.

తన కొచ్చిన ఆలోచన నెలా విశాలకి చెప్పాలా అని ప్రసాద్ మనసు తీవ్రాలోచనలో పడింది.

''ఏమిటి ఆలోచిస్తున్నావు? చెప్పు, ప్రసాద్.'' విశాల అంది.

''విశాలా, మన పెళ్ళయి నాలుగేళ్ళయినా నే నెప్పుడూ నిన్ను ఇలాంటి కోరిక అడిగి ఉండలేదు. మనం చదువుకునేటప్పుడు 'రాంబాబు' అని నాతో పాటు తిరుగుతూ ఉండేవాడు — జ్ఞాపకమా?''

''ఎవరన్నా ... ఆఁ ... ఎజిటేషన్‌లో దెబ్బలు తగిలాయే—అతనేనా రాంబాబు?''

విశాల ముఖం అదోలా మారిపోయింది. ప్రసాద్ గమనించలేదు.

''వాడే... ఇప్పుడు నేను ఇంటర్వ్యూ [illegible] ...ఉంటాను ... ఆ రాంబాబు వస్తే క్యూ నలా నించోపెట్టి, వాడితో ఓ అరగంట తిరిగొచ్చాడు ఆఫీసరు. వాళ్ళిద్దరి ప్రవర్తన చూస్తుంటే బాగా ఫ్రెండ్స్‌లా ఉన్నారు ...''

''మిగతా కథ నే చెప్పనా? ఫ్రెండు కదా అని పలకరించి ఉంటావు. క్యూలో ఉన్న నిన్ను చూసి ఏవగింపుగా తెలియనట్టు ముఖం పెట్టాడు. అంతేనా?''

''కాదు. నేను వాణ్ణి పలకరించలేదు వాడి దృష్టికైనా వచ్చి ఉండను. వా డసలు మా క్యూని గమనించనే లేదేమో నని నా అభిప్రాయం. ఇట్లా వచ్చాడు ... ఆఫీసరుని వెంటేసుకుని వెళ్ళిపోయాడు ... మా క్యూ ఆగిపోయింది. అరగంట తరవాతగాని ఆఫీసరు రాలేదు.''

''అది సరేలే. ఇందాకా ఏదో కోరిక అన్నావు? అదేమిటో చెప్పు?'' విశాల అడిగింది.

''అదే ... చెప్పటానికి ఆలోచిస్తున్నాను.'' ఎటో చూస్తూ అన్నాడు ప్రసాద్.

''ఆలోచ నెందుకు, ప్రసాద్? చెప్పు. నేను వినకూడని విషయమా? అదే గనక అయితే నాకు చెప్పవుగా? మనం చదువుకున్నప్పటి నుంచి గమనిస్తున్నా, నువ్వెప్పుడూ ఏ విషయాన్నీ మనసులో పెట్టుకుని మథనపడ్డట్టు నాకు గుర్తులేదు. నాలుగేళ్ళు కలిసి చదువుకున్నాం. పెద్దవాళ్ళని కాదని పెళ్ళి చేసుకున్నాం. నాకు నువ్వూ, నీకు నేనూ [illegible] టానికి ఆలోచిస్తున్నావంటే...''


''వేరే ఏం లేదు, విశాలా. డిగ్రీలతో బయటి కొచ్చిన మనకి జీవనాధారం లేక బ్రతుకే కష్టమైంది. ఏదో ఈ ఉద్యోగమన్నా వస్తే, ఆకలితో మాడే మన జీవితాలని కొద్దిగానైనా తృప్తి పరచవచ్చు గదా అని ... మనకు లేకపోతే మానె, మనని నమ్ముకుని మన రక్తం పంచుకుని పుట్టినందుకు ఆ పసిదాని కడుపన్నా నింపగలిగితే చాలు. ఇక విషయంలోకి వస్తాను. సూటిగా చెప్పేస్తాను. తప్పుగా తీసుకోకు.'' ప్రసాద్ ఆగాడు.

ప్రసాద్ ఏం చెబుతాడో, ఏం వినవలసి వస్తుందో — ఏదైనా వినటానికి సిద్ధపడింది విశాల. సహజంగా అందంగా ఉండే విశాల ముఖం, నుదురు ముడివడి, ఊపిరి బిగపట్టి కూర్చున్నట్లున్న ఆమె వదనం ఇంకా అందంగా ఉంది.

''నువ్వు రాంబాబు దగ్గరి కెళ్ళి, నా విషయం చెప్పి, ఉద్యోగం విషయంలో 'రికమెండ్' చెయ్యమని చెప్పాలి.'' బరువు దించుకున్నట్లు అన్నాడు ప్రసాద్.

''అమ్మో ... నేనా?!'' అదిరి పడింది విశాల.

''ఊఁ! నువ్వే. నేను, వాడు చదువుకునే రోజుల్లో ఒకటే స్టేటస్ 'మెయిన్ స్ట్రీన్' నేశాం. ఈ నాడు వాడి దగ్గరి





...'నాకు ఉద్యోగం ఇప్పించు' అని ...ం నాకు చిన్నతనంగా ఉంది. ... వెళ్ళి, వాడి సతిని 'ఓ ఎస్' ...చేసుకుని రావాలి. నన్ను నేనే ...గా అనుకోకూడదు. మన అమ్మాయికి ...తం భవిష్యత్తు ఉన్నా అది నీ చేతుల్లో ఉంది ...''

''అది కాదు, ప్రసాద్ ... మీరు ...రు స్నేహితులు. అభిమానం ఉంటే ఉండవచ్చుకాని, జీవితంలో ప్రవేశించి ఎదురుదెబ్బలు తింటూ ఇంకా అభి...మానం, పరువు, మర్యాద అనుకుంటూ ...టే ఎలా?''

''ఏమో — నాకైతే తెలియదుకాని నాకు వాడి దగ్గర యాచించటానికి ... హృదయం లేదు. నెనకటి జీవితం ... కత్తి ఏమో అది! నువ్వు ... వెళ్ళి అడగాలి. నేను ...ంచటం ... నా నమ్మకం! ...తం ఇది నీ బాధ్యత'' అన్నాడు ప్రసాద్, ఏదో మాటల్లో ఒప్పించా ... ప్రయత్నిస్తూ.

...ాల ఆలోచించింది.

''సరే, ప్రసాద్ ... నువ్వంతగా చెప్తుంటే కాదంటానా? నీ భార్యని. నీ పిల్లకు తల్లిని. ఏదో చెప్పుకుపోతున్నా ...కోకు. నిన్ను ...న్నాను, ప్రసాద్, ...కోసం నే నేమైనా చేస్తాను. నువ్వు 'బాధ్యత' అంటూ చెప్పిన ఆ పనిని ...కు...లా చేస్తాను. మన కాపురం ... కుంటున్న ఆ ఉద్యోగాన్ని నీ కందేలా చేస్తాను ... చేస్తాను ...'' విశాల కళ్ళలో నీటి బిందువులు నిలిచాయి.

''ఏమిటిది, విశాలా! కన్నీళ్ళా? నే ...ర్చాన్లో. ...న్ను క్షమించు.''

''క్షమ కిక్కడ తావేం ఉంది, ప్రసాద్? పరిస్థితులకు లొంగిపోయిన ...గటు మనుషులం! ఒక నాడు అసహ్యించు కున్న కుళ్ళు సమాజంలో అడుగింటా వేళ్ళు పాతుకుపోయిన అనీతి విధానాలకే తల వంచుతున్నాం! తప్పులేదు. వికటాట్ట హాసం చేస్తూ నవ్వగల ఈ లోకం జాలితో ఒక్క కన్నీటిబొట్టు రాల్చదు. ఆవేశానికి బానిసలైన వాళ్ళు ఆవేదన లకి కూడా లొంగిపోతారని మన జీవితాలు చెర్నాకోలతో కొట్టినట్టు చెప్పగలవు.'' విశాల అంది

''ఏదో చెప్పి నన్ను పిచ్చివాణ్ణి చెయ్యకు, విశాలా! నే నెన్నిసార్లు చెప్పినా, మనని నమ్ముకున్న పసిదానికోసం ...''

''అందుకే ఆ రాంబాబు దగ్గరికి వెళ్ళ టానికి సిద్ధపడ్డాను.'' ఎటో చూస్తూ అంది విశాల.

''నువ్వెంత మంచిదానివి, విశాలా! నిన్ను కష్టపెడుతున్నాను. సాయంత్రం వాడిఇల్లు చూపిస్తాను. రేపు మధ్యాహ్నం వెళ్ళు ...'' చాలా త్వరత్వరగా అన్నాడు ప్రసాద్.

''...లాగే'' అంది విశాల ... విశాల హృదయం గల విశాల.

* * *

ఎండ తీవ్రంగా ఉంది. పదే అయినా సూర్యుడు తన ప్రతాపాన్నంతా అప్పుడే చూపుతున్నాడు. జన సంచారం తక్కువ గా ఉంది. చెమటను తన మీదుగా తీసుకుని వడివడిగా నడుస్తోంది విశాల, ఆమె వదనం చాలా గంభీరంగా ఉంది. ఉండి ఉండి ఒకటో, రెండో మోటారు శకటాలు దూసుకు పోతున్నాయి. అవేం గమనించటం లేదు విశాల.

ఒక భవంతి ముందు ఆగింది. నిన్న ప్రసాద్ చూపించినది ఇదే గదూ?

''ఏం కావాలం దమ్మగారూ?'' అన్నా డక్కడ కూర్చున్న పనివాడులా ఉన్నవాడు.

''అయ్యగా రున్నారా?'' అడిగింది విశాల తొట్రుపాటుతో.

''ఏ అయ్యగారు ... [illegible] ... గారా? చిన్నయ్యగారా?'' అడిగాడు.

''రాంబాబుగారు'' అంది విశాల వాడి వంక చూస్తూ.

ఒక్కసారిగా వెకిలి నవ్వొకటి వాడి ముఖాన వెలిసింది.

''ఉన్నారు, ఎళ్ళండి. అదిగో, ఆదే ఆరి గది'' అంటూ, ''బుచ్చీ!'' అని మరొకణ్ణి పిలిచి, ''నువ్వు కూడా ఎళ్ళరా ఎంట. ఇదే మొదటిసారి అనుకుంటా ఈడకి రావటం'' అన్నాడు.

విశాల ముందుకు నడిచాక గాని వాడన్న మాట అర్థం కాలేదు. అయితే, రాంబాబు ... ఎంత త్వరగా బయట పడితే అంత బాగుండును. ఆ 'బుచ్చి' ఏవో మెట్లు చూపించి, ''అదిగో, ఆ మెట్లు ఎక్కండి, సరాసరి ఆయనకాడి కెళ్ళిపోతారు'' అన్నాడు.

విశాల కనీసం వాడి వంకైనా చూడకుండా, మెట్లెక్కటానికి ఉపక్రమించింది.

రాంబాబు కిటికీగుండా ఇదంతా గమనిస్తూనే ఉన్నాడు. 'నాకోసం, నాకు తెలియని ఆడపిల్ల, పగటిపూట ఎందు కొస్తూంటుంది? ఎవరా అమ్మాయి? ఎందుకొస్తూంది?'

గాజుల గలగల వినిపించి వెనుదిరిగాడు. అప్పుడేమైనా కొచ్చేసిందే? ఈ అమ్మాయి... అవును, ఈ అమ్మాయి ...

''నమస్కారమండీ.''

''నమస్కారం ... కూర్చోండి.''

''పరవాలేదు లెండి ... నేను ... [illegible]''

''... విశాలా ... నువ్వు ... నువ్వు విశాలవా? ఎందు కొచ్చావు?'' కర్కశంగా అడిగాడు రాంబాబు.

''మీతో పని ఉండి వచ్చాను, రాంబాబుగారూ. నేను మీ స్నేహితుని భార్యని . కాస్త గౌరవంగా మాట్లాడండి.''

''ఓ ... పెళ్ళికూడా అయిందా? నా స్నేహితుడా? ఎవ రా దౌర్భాగ్యుడు?''

''మీకు ముందే చెప్పాను. మర్యాద నేర్చి ప్రవర్తించండి.'' చేసి ... వ్యాం తెచ్చుకుంటున్నట్టు అంది విశాల.

''కాలేజిలో ఉన్నప్పు డున్న ఆమరి గర్వమంతా ఎక్కడ కెగిరి పోయింది, ప్రైవేట్ క్వీన్ గారూ?! అందంగా ఉన్నా నన్న మిడిసిపాటుతో పురుగుల్లా చూసిన మా దగ్గరికి వచ్చావంటే, ఏదో ఎదురు దెబ్బ తగిలే ఉంటుంది. కళ్ళు సజావుగా వచ్చేసి ఉంటాయి. ఏ విషయాని కా విషయం చెప్పుకుంటే అప్పటి రెచ్చ గొట్టే అందంమాత్రం తగ్గలేదు ...'' విశాల వంక సూటిగా చూస్తూ అన్నాడు రాంబాబు కూర్చుంటూ.

''మీరు పరిస్థితుల నర్థం చేసుకో కుండా తేలికగా మాట్లాడకండి. చీకటిలో ఎవరూ లేకుండా చూసి చెయ్యి పట్టు కుంటే మీ చెంప్య కొరికి శీలాన్ని కాపాడుకోవటం గర్వం కాదు. వెంటపడి ఊరికే వేధిస్తుంటే సహనం పట్టలేక ప్రిన్సిపల్ గారికి 'రిపోర్టు' చెయ్యటం లహంభావం కాదు. నే నంటగత్తె నన్న మిడిసిపాటు నా కెప్పుడూ లేదు. హాళ్ళ పెళ్ళుగా ప్రవర్తిస్తుంటే ఎదురుదెబ్బలు తగులుతాయి. నుదుటి గీతలు మారు తాయి. పరిస్థితులకు లొంగిపోయిన వాళ్ళు కోరుకునేది హేళన కాదు ... జాలి ...'' ఏదో బోధన చేస్తున్నట్లుగా అంది విశాల.

''సరే ... సరే ... పెళ్ళయిందన్నావు, నా స్నేహితుడన్నావు. ఎవడు వాడు?''

''ప్రసాద్ గారు ... ఆయనే నా భర్త.''

''ఆ ... ప్రసాదా ... నాతో తిరిగే వాడు, మా ఫ్రెండు ప్రసాదేనా?''

అవునన్నట్లు తల ఊపింది విశాల.

''ప్రసాద్‌ని పెళ్ళి చేసుకున్నావా? వా డిప్పు డేం చేస్తున్నాడు?''

''మీ సహాయంకోరుకుంటున్నారు.''

''నా సహాయమా?''

''అవును. నిన్న ఇంటర్వ్యూ జరిగిన ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారిలో ఆయ నొకరు.''

''ప్రసాద్ కింతవరకూ ఉద్యోగం రాలేదా? ఆ క్లర్క్ ఉద్యోగానికి పెట్టాడా?''

''ఎందు కలా ఆశ్చర్య పోతారు? మాకు ఒక ఆడపిల్ల కూడా! ... మీకు చెపితే, మీరు రికమెండ్ చేస్తారని ఆయన అన్నారు. మీ దగ్గరకు రావటానికి ఆయన అభిమాన పడ్డారు, నన్ను వెళ్ళ మన్నారు.'' రాంబాబులో కనిపించిన సానుభూతి ఆధారంగా ఆశాకిరణం కన పించినట్లు చెప్పుకొచ్చింది విశాల.

"ప్రసాద్ అడ్రెస్ చెప్పు. ఏ పేటలో ఉంటున్నారు?" రాంబాబు అడిగాడు.

చెప్పింది విశాల.

"మీరు ఆ ఆఫీసరుగారికి చెప్పి, ఆయనకి ఆ ఉద్యోగం ..." ఆపైన మాట్లాడలేకపోయింది విశాల.

రాంబాబు మాట్లాడలేదు.

విశాల నిండుగా పమిట కప్పుకుంది. నుదుట పెట్టుకున్న తిలకం చెమటకు కొద్దిగా కరిగింది. అప్పుడప్పుడు గదిలో కొస్తున్న గాలికి ముంగురులు ముఖం పై కదలాడుతున్నాయి.

విశాల అలాగే నించుండి రాంబాబు ఏం చెపుతాడా అని ఎదురు చూస్తోంది.

రాంబాబు లేచాడు.

లేచి విశాలవైపు నడుస్తున్నాడు.

విశాల భయకంపితురాలైంది.

'రాంబాబూ, నీ కీ పిల్ల తల్లిపై మోహం కలిగిందా? నీ స్నేహితుని భార్యని, రాంబాబూ. ఉద్యోగంకోసం నువ్వు చేసే పని ఇదా ... నీ కీ ఊహే దాహాపటు, రాంబాబూ!' విశాల మనసు మూగగా ఆక్రోశిస్తోంది.

ఆనాడూ ఈ నాడూ కొందరి చర్మ సౌందర్యం ఒకటే!




పియర్స్ మీ చర్మాన్ని యవ్వనంగా, సుకుమారంగా ఉంచుతుంది

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-PS.54-140 TL

రాంబాబు విశాలకు అతి చేరువలో కొచ్చి చేతులు జాపాడు.

'రాంబాబూ ... నన్ను వదిలేయ్, రాంబాబూ.' విశాల ఆత్మ ఘోషిస్తూంది. 'తను మాట్లాడలేక పోతూం దెందుకని? పరాయి మగవా డంత దగ్గరగా వస్తే ఎందుకు ఊరుకుంటున్నది? రెండు చేతులతో ఒక్కసారి తోసేసి పరుగె త్తచ్చుగా? నోరు కదలటం లేదే, పెదాలు కదులుతున్నాయి తప్ప. తనలో ఉన్న చేతనత్వం అంతా ఏమయిపోయింది? తనెందుకు అశక్తురాలైంది? జ్ఞానేంద్రియాలు పనిచెయ్యటం మానేశాయా? కొద్దిసేపట్లో తనేమై పోతుంది? ఏయ్, రాంబాబూ, నీ స్నేహితుడి కన్యాయం చేస్తావా? ప్రసాద్, నన్ను క్షమించు. నే నన్యాయమై పోతున్నాను.' మనసులో అనుకుంది.

రాంబాబు దూరంగా జరిగాడు.

'నువ్వెంత మంచివాడివి, రాంబాబూ!' విశాల మనసులో అనుకుని సంతోషించింది. కాని, తరవాత ఆ 'మంచివాడు' రాంబాబు అనే మాటంకు తట్టుకో గలదా విశాల మనసు?

''ఛీ! నీచురాలా! ప్రసాద్ భార్య వన్నావు. నీ తళుకు బెళుకులతో వాణ్ణి వశం చేసుకుని ఉంటావు. వాడికి ఉద్యోగ మన్నావు. పెద్ద పతివ్రత లా మాట్లాడావు. నేను నిన్ను పరీక్షించాలని నీ దగ్గరి కొస్తే ఒక్క మాట కూడా మాట్లాడ లేదు. నీకు మరీ దగ్గరి కొచ్చి కౌగిలించుకోబోతే కనీసం వెనకడుగు వెయ్యకుండా 'ఛీ' అన్నావు. నీ నిజ రూపం బయట పడింది. కుక్కతోకలాంటి నీ జీవితం తన జీవితంతో ముడివేసుకున్న ప్రసాద్ నే నన్నట్లు దౌర్భాగ్యుడు కాకూడదు. తప్పుకో. మా ప్రసాద్ జీవితం నుంచి తప్పుకో.'' ఆవేశంగా అన్నాడు రాంబాబు.

'హే భగవాన్! ఈ మాటలు నా కెందుకు వినిపిస్తున్నావు? ఇవి నేను వినలేని మాటలు. ఏదో పిల్ల, భర్త అని బంధాల్ని వేసి న న్నశక్తురాల్ని చేశావు. భగవంతుడా, నన్ను నమ్ము. నేను కావాలని ఒప్పుకోలేదు. ఏమిటో, అది నా శీలానికి పరీక్షా? నన్ను ఈ రాంబాబు పరీక్షించాడా?'

విశాల కళ్ళమ్మట నీళ్ళు కాదు, అగ్ని కణాలు రాలినాయి. విశాల నోరు విప్పలేక పోయింది.

విశాల రాంబాబు వైపు ఒక నిర్జీవమైన చూపు చూసి ( రాంబాబు విశాల వైపు చూడటం లేదు ), బండబారిన మనసుతో వెనుదిరిగింది. విశాల విశాలమైన హృదయం గాయపడింది. విశాల ప్రయోగశాలలో వాడుకునే పరీక్షనాళికా?

* * *

''కాదురా, నువ్వెన్నయినా చెప్పు. విశాల నీకు తగిన భార్య కాదు. నేను తలుచుకుంటే నీకు 'ఆఫీసరు' ఉద్యోగం ఇప్పిస్తాను. 'కో' అంటే కోటి ఉద్యోగా లున్నాయి నా చేతిలో. విశాలకి శీలం లేదు. అహంభావ ముంది భర్తంటే గౌరవం లేదు. విశ్వాసం అంతకంటే లేదు.'' రాంబాబు అన్నాడు.

అప్పటిదాకా విశాల గురించి, విశాల శీలం గురించి మాట్లాడిన రాంబాబు, ప్రసాద్ పెద్దగా మాట్లాడక పోవటంతో మాట్లాడమన్నట్లు చూశాడు.

ప్రసాద్ ఆలోచిస్తున్నాడు. 'ఓహో, నిన్న మధ్యాహ్నం విశాల వదనంపై కన్నీటి చారిక లిందుకా? ఒరేయ్ రాంబాబూ, నువ్వు ఉద్యోగమివ్వు, మానేయ్. విశాల శీలాన్ని పరీక్షించి, నాకు తగిన భార్య అవునో కాదో చెప్పుతావురా? మా జీవితాలపై ఎవరిచ్చారురా నీ కా అధికారం? విశాల గురించి నీకేం తెలుసురా? విశాల నా భార్య, విశాల శీలాన్ని పరీక్షిస్తావేం, శీలాన్ని!' ఇవి ప్రసాద్ మనసుని దొలిచేస్తూ బయటకు రాని, రాలేని ప్రశ్నలు.

నది శబ్దం చేసుకుంటూ ప్రవహిస్తూంది.

రాంబాబు ఏవేవో చెబుతున్నాడు. కొన్ని వినపడుతున్నాయి. కొన్ని గాలి లోనూ, నీటి శబ్దంలోనూ కలిసిపో తున్నాయి. వాటి విలువ ... అంతేనేమో?

* * *

ప్రసాద్ లేని మంచం చూసి విశాల గుండె ఝల్లుమంది. తల వైపున ఎగురు తున్న కాగితాన్ని ఆత్రతగా చేతిలోకి తీసుకుని చదవసాగింది.

''విశాలా!

సాయంత్రం నాకు రాంబాబు కలిశాడు నీ గురించి ఏవేవో చెప్పాడు. నీకు గర్వమట! నే నంటే విశ్వాసం లేదట! నీ శీలాన్ని పరీక్షించాడట! విశాల గురించి ఎవరో చెప్పనవసరం లేదు. ఇదంతా ఎందుకొచ్చింది? నా ఉద్యోగంకోసం కదూ? ఉద్యోగం వస్తే బాగా బ్రతకచ్చు అనుకున్నాను.

చిన్ననాడు ఊహించుకున్న ఆశలు, ఆశయాలు ఫలించక సమాజపు చదరంగంలో పావుగా నిన్ను వాడుకున్న పాపిని నేను. నాకు నిష్కృతి మాట అటుంచి, నీ సాహచర్యంలో బ్రతకగల ఆత్మస్థైర్యం నాలో లేదు.

ఒక విధంగా నేనూ, రాంబాబూ ఒక కోవలోని వాళ్ళమే! రాంబాబుకి డబ్బు, పలుకుబడి ఉన్నాయన్న అతిశయమూ, ఇంకొకళ్ళ జీవితంలోకి తొంగిచూసి ఆ జీవితాన్ని భగ్నం చేయగల అహంభావమూ ఉంటే, డబ్బులేకపోయినా అవసరంకోసం తెలిసినవాడి దగ్గరి కెళ్ళి యాచించలేని ఆత్మాభిమానమూ, ఏవేవో మాటలు చెప్పి మంచి వాళ్ళ నందరినీ ఇరికించగల సాహసమూ నాకు ఉన్నాయి.

కాని, విశాల... తన విశాల హృదయంతో రాంబాబుని, ప్రసాద్‌ని క్షమించి, ప్రసాదుని తన అక్కున చేర్చుకోగలదు. కాని, ప్రసాదునైన నాకు ఆ అదృష్టం ఉండకూడదు. పాపని పెంచి పెద్ద చెయ్యి. నన్ను క్షమించు ...''

క్రింద సంతకం లేదు. విశాల కన్నీటికి అంతులేదు. ఊహించలేని ఈ సంఘటన విశాలని కదిల్చివేసింది.


వారం రోజుల తరవాత పోస్టులో ప్రసాద్‌ని ఉద్యోగంలో చేరటానికి రమ్మంటూ కవ రొకటి వచ్చింది. విశాల దుఃఖాన్ని మరింతగా పెంచిం దా కవరు.

ఆ తరవాత ప్రసాద్ ఉద్యోగం సంగతి తెలిసిన రాంబాబు, ప్రసాద్ ఇంటికి వచ్చాడు. ప్రసాద్ విశాల జీవితం నుంచి నిష్క్రమించాడని విని నిర్విణ్ణుడయ్యాడు. ప్రసాద్ వ్రాసిన ఉత్తరం చదివి నిరుత్తరు డయ్యాడు. తను జరగాలనుకున్న దొకటి, జరిగిన దొకటి. విశాల శీలాన్ని పరీక్షించటానికి తనెవరు? ప్రసాద్ వ్రాసినట్లు అహంభావం లేదూ తనకి? నిండు జీవితాల్ని బలితీసుకున్న తన అహానికి శిక్షేమిటి? ... రాంబాబు ఇంక ఆలోచించలేక పోతున్నాడు.

బంధా లెంత గాఢమైనవో, అవి ఎంతగా పెనవేసుకుపోతాయో పూరంతా తెలుసుకున్న రాంబాబు ఇలా అన్నాడు:

''విశాలా! నన్ను క్షమించు. నా పాపానికి పరిహారం అనుకుంటూ నేను చేయగల సాయం ఒక్కటే. నా ప్రమేయం అణుమాత్రం లేకుండా వచ్చిన ప్రసాద్ ఉద్యోగాన్ని నీ కిప్పించ గలను. పాపను పెంచి పెద్ద చెయ్యి. ప్రసాద్ ఆత్మకు శాంతి కలగజేసే ప్రయత్నంలో నాకూ భాగం ఇవ్వు. స్త్రీ మాంగల్యం విలువా, ముఖ్యంగా శీలం విలువా తెలుసుకున్నాను. నీ విశాల హృదయం నన్ను క్షమించగలదని నా నమ్మకం ... నన్ను క్షమించు ... నన్ను క్షమించు ...''

విశాల గాఢంగా నిట్టూర్పు విడిచింది. ★



జాతిపిత

చిత్రం [illegible]